

ఎల్లారెడ్డిపేట: యూత్‌వింగ్ నాయకుడు సింగారం దేవరాజు రూపొందించిన ప్రభుత్వ పథకాల సంబురం సీడీని ఆవిష్కరిస్తున్న మంత్రి కేటీఆర్





వేములవాడ: సమ్మేళనంలో తోట రాము కుమార్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తూ కరచాలనం చేస్తున్న మంత్రి కేటీఆర్, కార్యకర్తలు అందించిన త్రిశూలంతో అమాత్యుడు రామన్న



వేములవాడ: వేములవాడ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

# యువ సమ్మేళనాలు సక్సెస్

- పెద్దఎత్తున తరలివచ్చిన యువత
- అమాత్యుడు రామన్న ప్రసంగంతో పార్టీ శ్రేణుల్లో జోష్



ఎల్లారెడ్డిపేట: కారు గుర్తుపై పథకాలను ముద్రించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్‌కు అందజేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర యూత్ వింగ్ నాయకుడు అక్కపల్లి నవీన్‌రెడ్డి

సిరిసిల్ల/వేములవాడ/ఎల్లారెడ్డిపేట, నవంబర్ 6: వేములవాడ పట్టణంతోపాటు ఎల్లారెడ్డిపేట మండలంలో సోమవారం నిర్వహించిన యువ ఆత్మీయ సమ్మేళనాలకు దాదాపు రెండు వేల మంది యువకులు తరలిరావడంతో విజయవంతం అయ్యాయి. యువకులు బైక్ ర్యాలీలు తీస్తూ సమ్మేళనాలకు తరలివచ్చారు. ముఖ్యఅతిథి హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ తన ప్రసంగంతో యువతలో జోష్ నింపారు. రామన్న ప్రసంగిస్తున్న సేపు చప్పట్లు, కేరింతలతో సభాప్రాంగణాలు మార్మోగాయి. ఎల్లారెడ్డిపేటలో సింగారం దేవరాజు రూపొందించిన సంబురం సీడీని, అక్కపల్లి నవీన్‌రెడ్డి రూపొందించిన కారు చిత్రాన్ని ఆవిష్కరించారు. రాజన్నపేటకు చెందిన చెక్కపల్లి మహేశ్ తయారుచేసిన బాణం కేటీఆర్‌కు అందించగా, వేదికపై అదే బాణం సం దించగా యువకులు కేరింతలుకొట్టారు. సీఎం కేసీఆర్‌పై చిన్నారి బాలుడు తారకరామ్ పాట పాడి తన అభిమానాన్ని చాటుకున్నాడు. సమ్మేళనాల్లో నిజామాబాద్ రూరల్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, రాష్ట్ర నాయకుడు చీటి నర్సింగరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, సీనియర్ నాయకులు లోకబాపురెడ్డి, ఏనుగు మనోహర్‌రెడ్డి, ఎల్లారెడ్డిపేట జడ్పీటీసీ లక్ష్మణ్‌రావు, ఓయూ జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్, ఓయూ విద్యార్థి నాయకులు ఈర్లపల్లి రాజు, వెంగళ శ్రీకాంత్‌గౌడ్, మందా రాజేందర్, గుండెకార్ల నరేశ్, జీవన్‌గౌడ్, వనపట్ల సందీప్‌రెడ్డి, పోతు అనిల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, యువజన విభాగం నాయకులు జక్కుల నాగరాజు, గడ్డమీది శ్రీకాంత్‌రెడ్డి, సంతోష్‌గౌడ్, ప్రశాంత్, ఎడవోయిన రత్నాకర్, మహేశ్, యూత్ నాయకులు ఎడ్ల లక్ష్మణ్, సామల్ల దేవరాజు, నాగరాజు, అనిల్, కొత్త సంతోష్, ల్యాగల సతీశ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మెంగని మనోహర్, ఆయా గ్రామాల యూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

సిరిసిల్ల టౌన్/ సిరిసిల్ల రూరల్ 6: సిరిసిల్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా వలసలు వెల్లువెత్తాయి. సోమవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో నియోజకవర్గంలోని వివిధ పార్టీల నాయకులు, యువజన, కులసంఘాలతో పాటు మహిళలు, యువకులు భారీ సంఖ్యలో పార్టీలో మంత్రి కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అమాత్యుడు రామన్న వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. దీంతో తెలంగాణభవన్‌లో గులాబీల సందడి నెలకొన్నది.

### వైఎస్సార్‌టీపీ ఖాళీ.. బీజేపీ నుంచి వలసలు..

మంత్రి కేటీఆర్ చేస్తున్న అభివృద్ధి, కేసీఆర్ సర్కార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి నాయకులు భారీ సంఖ్యలో చేరుతున్నారు. జిల్లాలో వైఎస్సార్‌టీపీ పార్టీ మొత్తం ఖాళీ అయ్యింది. జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాముతోపాటు మండలాల శాఖల కార్యవర్గాలు మూకుమ్మడిగా బీఆర్ఎస్‌లో చేరాయి. తంగళ్లపల్లి మండలంలోని వైఎస్సార్‌టీపీ మండలశాఖ నాయకులు, కేసీఆర్ నగర్‌లోని బీజేపీ నాయకులు 12మంది, కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మకాలనీ నుంచి 30మంది, చీర్లవంచ ముదిరాజ్ సంఘం సభ్యులు 20మంది, బీజేవైఎం నాయకులు 27మంది, మండల యువజన నాయకులు 35మంది, సిరిసిల్ల పట్టణశాఖ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి సాయికృష్ణ ఆధ్వర్యంలో 10మంది, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో 20మంది యువకులు, స్థానిక 11వ వార్డుకు చెందిన 11మంది బీజేపీ నాయకులు, గంభీరావుపేట మండలం ముస్తఫానగర్‌కు చెందిన వైఎస్సార్‌టీపీ జిల్లా యూత్ అధ్యక్షుడు మారబోయిన రాజరమేశ్, 15మంది అనుచరులు, ఎల్లారెడ్డిపేట మండలం దుమాలలోని కాంగ్రెస్ యూత్ నాయకులు 20మంది, బీజేపీ నాయకులు 15మంది, ముస్తాబాద్ మండలం గూడూరు రజక సంఘం సభ్యులు, గూడెం నుంచి బీజేపీకి చెందిన 8మంది, బంధనకల్‌లోని బీజేపీకి చెందిన యువకులు 54మంది, తంగళ్లపల్లి మండలం ఒడ్డెర సంఘం, ఎల్లారెడ్డిపేట మండలం వెంకటపూర్‌లో అప్స ర మహిళా సంఘం సభ్యులు, సిరిసిల్లలోని ఆసాముల సమన్వయ కమిటీ, పద్మబ్రాహ్మణ సంఘం, అంబేద్కర్ యువజన సంఘం 50మంది, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని బీజేపీ నేతలతోపాటు ఆయా కుల సంఘాలు, యువజన సంఘాలు, మహిళా సంఘాల సభ్యులు అమాత్యుడు రామన్న సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

### మంత్రి కేటీఆర్ పర్యటన ఇలా..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సోమవారం సిరిసిల్ల, వేములవాడలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించారు. హైదరాబాద్ నుంచి ఉదయం 11.40 గంటలకు సిరిసిల్లలోని తెలంగాణభవన్‌కు చేరుకున్న మంత్రి కేటీఆర్, తెలంగాణ భవన్‌లోని రెండో అంతస్తులో ఏర్పాటు చేసిన టెక్‌సెల్‌ను ప్రారంభించారు. అనంతరం తెలంగాణభవన్ సమావేశ మందిరంలో జిల్లా వైఎస్సాఆర్‌టీపీ అధ్యక్షుడు చొక్కాల రాముతోపాటు, జిల్లాలోని వివిధ కులసంఘాల నాయకులు, కాంగ్రెస్, బీజేపీ నేతలు దాదాపు వెయ్యికి పైగా మంది బీర్ఎస్ చేరగా, కండువా కప్పి ఆహ్వానించి, ప్రసంగించారు. అనంతరం 11.45 గంటలకు వేములవాడకు పయనయ్యారు. మధ్యాహ్నం 1.15గంటలకు వేములవాడలో నిర్వహించిన యువ ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుతో కలిసి పాల్గొన్నారు. అక్కడి నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకు ఎల్లారెడ్డిపేటకు చేరుకున్న అమాత్యుడు, మండల కేంద్రంలో నిర్వహించిన యువ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని యువ నాయకులకు ఎన్నికల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. తన ప్రసంగం, మాటల చలోక్తులతో యువకుల్లో జోష్‌నింపారు. అనంతరం 4.55గంటలకు కామారెడ్డికి తిరుగు పయనమయ్యారు.



సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లిలోని కాంగ్రెస్ నాయకులకు కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి కేటీఆర్



వేములవాడ: యువ ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన పార్టీ శ్రేణులు, నాయకులు



గంభీరావుపేట: వైఎస్సార్‌సీపీ జిల్లా యూత్ అధ్యక్షుడు రాజారమేశ్‌ను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి కేటీఆర్

# ఆశయంతో వస్తున్నా.. ఆశీర్వదించండి

- వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- పట్టణంలోని 26, 27వ వార్డుల్లో ఇంటింటా ప్రచారం



భగవంత రావునగర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, పార్టీ శ్రేణులు

వేములవాడ, నవంబర్ 6: వేములవాడ రాజన్న ఆలయంతో పాటు పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే ఆశయంతో మీ ముందుకు వస్తున్నానని.. కారు గుర్తుపై ఓటేసి ఆశీర్వదిస్తే మరింత సేవ చేస్తానని వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 26, 27వ వార్డుల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం భగవంతరావునగర్‌లో ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో కరెంట్ కష్టాలు చూసిన ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని 24 గంటల విద్యుత్ అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కారుపై ఓటేసి గెలిపించాలని కోరారు. కొందరు నాలుగు సార్లు ఓడానని ఈ సారి ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. అంటూ కొందరు మీ ముందుకు వస్తున్నారని, వారికి వేసే ఓటు కాంగ్రెస్ పార్టీకే వెళ్తుందన్న విషయాన్ని గమనించాలన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను అమలు చేసి రైతు బాంధవుడిగా నిలిచిన సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేద్దామని పిలుపునిచ్చారు. తాను పదవీ కావాలన్న దురాశతో రావడం లేదని వేములవాడ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయాలన్న ఆశయంతో వస్తున్నందున ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, సెస్ డైరెక్టర్ నామాల ఉమా, ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, కౌన్సిలర్లు గోలి మహేశ్, నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి రామ్‌చందర్, నాయకు లు రామతీర్థపు రాజు, నామాల లక్ష్మీరాజం, కం దుల క్రాంతి కుమార్, జడల శ్రీనివాస్, గూడూ రు మధు, కమలాకర్‌రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, కొండ కనకయ్య, గోపు బాలరాజు, అహ్మద్ పాషా, అక్రమపాషా, చీటి రాధాకిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.